క్లుప్తంగా

పేకాడుతున్న ఏడుగురి అరెస్ట్

భైంసాటౌన్: పట్టణంలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ జి.గోపినాథ్ తెలిపారు. ఆటోనగర్ ప్రాంతంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఓ దుకాణంలో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై సుప్రియ ఆధ్వర్యంలో దాడి చేశారు. పట్టణంలోని గణేశ్ నగర్, భట్టిగల్లి, సంతోష్‌నగర్, గోపాల్‌నగర్, మండలంలోని వానల్‌పాడ్‌కు చెందిన ఏడుగురు పేకాడుతూ పట్టుబడ్డారు. ఈ మేరకు వారి వద్ద నుంచి రూ.22 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు

లోకేశ్వరం: మండల కేంద్రంలోని రావుస్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ కూడలి వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 1500 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి తేజస్ డిఫెన్స్ అకాడమీ తరఫున ఉచితంగా మందులు అందజేశారు. వైద్యులు కావ్యరెడ్డి, రోషిణి, శృతి, అమరేశ్వర్, అరుణ్‌రెడ్డి, రణీత్‌కుమార్, శశాంక్‌రెడ్డి, సాయికృష్ణ, వెంకటరమణ ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక



సహాయ వెల్ఫేర్ నూతన కార్యవర్గం

నిర్మల్‌టౌన్: నిర్మల్ సహాయ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలోని దివ్య గార్డెన్‌లో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రవోతు సోమేశ్, గౌరవ అధ్యక్షుడిగా అల్లం భాస్కర్, జనరల్ సెక్రెటరీగా పూదరి శ్రీను, ఉపాధ్యక్షులుగా సంతోష్, విశాల్, ట్రెజరరీగా విజయభాస్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు సన్మానించారు.

దుస్తుల పంపిణీ

ఖానాపూర్: మున్సిపల్ కార్యాలయంలో కామాటి సిబ్బందికి జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్‌హాల్‌లో సాయినగర్ కాలనీకి చెందిన తోట ఇందిర–భీమేశ్వర్ దంపతుల ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వీటిని అందజేశారు. బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ మాట్లాడారు. వైద్యశాఖలో గత 35 ఏళ్లుగా విధులు నిర్వహించి ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచిన తోట ఇందిర సేవలు మరువలేనివని అన్నారు. ఆత్మ చైర్మన్ తోట సత్యం, జనని ఫౌండేషన్ చైర్మన్ సుమిత్, నాయకులు రవి, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఉచిత శిక్షణ

నిర్మల్‌చైన్‌గేట్: నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణతోపాటు ఉపాధి కల్పిస్తామని ప్రథమ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ హనుమంత్ ఓ ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్, కారు మెకానిక్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, షూ అందజేస్తారని తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 99597 96079లో నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

తొమ్మిదిరోజుల్లో నిమజ్జనానికి అంగీకారం

సారంగాపూర్: మండలంలోని స్వర్ణ గ్రామంలో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో 9 రోజుల్లో గణేష్ నిమజ్జనం చేసేందుకు యువకులు ముందుకొచ్చారు. ప్రతిఏటా 15 రోజుల్లో నిమజ్జనం చేసేవారు. అయితే గ్రామస్తులు, ఎస్సై ఆధ్వర్యంలో నిర్వాహకులతో సమావేశమై చంద్రగ్రహణం నేపథ్యంలో 9 రోజుల్లోనే నిమజ్జనం చేయాలని సూచించారు. దీనికి యువకులంతా అంగీకరించారు.

నూతన స్తంభాలు ఏర్పాటు



స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. 40 ఏళ్ల నాటి పాత విద్యుత్ స్తంభాల స్థానంలో ఎక్కువ ఎత్తు ఉన్న వాటిని ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈ డి.శంకర్ తెలిపారు. ఏమైన విద్యుత్తు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

కంకరతేలి..గుంతలు పడి



కంకరతేలిన హథ్‌గాంకు వెళ్లేదారి

- అధ్వానంగా గ్రామీణ రోడ్లు
- హవర్గ–సాత్‌గాం రహదారి వద్ద గుంతలు
- లక్ష్మినగర్–సాథ్‌గాం, హవర్గ–బిలోలి రోడ్డుపై..
- రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



బిలోలికి వెళ్లే రోడ్డుపై నిలిచిన నీరు

లోకేశ్వరం: మండలంలోని గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారాయి. 15 ఏళ్ల క్రితం నిర్మించిన హవర్గ నుంచి సాత్‌గాం రోడ్డు కంకర తేలి, ఎక్కడికక్కడ గుంతలు పడి దర్శనమిస్తోంది. వర్షాలకు నీరు గుంతల్లో నిలుస్తుండడంతో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. లక్ష్మినగర్ నుంచి సాథ్‌గాం, హవర్గ–బిలోలి రోడ్డుపై నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు వెళ్తుంటారు. వర్షాలకు ఎక్కడ పడితే అక్కడ రోడ్డుపై గుంతలు పడ్డాయి. కురిసిన భారీ వరదలకు రహదారి కోతకు గురైంది. పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఓ గుంతను తప్పించేక్రమంలో మరో గుంతలో పడుతున్నారు. రాత్రి వేళ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రతీరోజు కేజీవీల్స్ ట్రాక్టర్లు వెళ్తుండడంతో రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. తారు రోడ్లు వేసి 15 ఏళ్లయిన మరమ్మతు చేపట్టడం లేదని పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ మార్గంలో వెళ్తున్న రోడ్ల దుస్థితిని పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వారికి విన్నవించిన పట్టించుకున్న పాపానపోలేదని మండిపడుతున్నారు.

మరమ్మతు చేపట్టాలి



లక్ష్మీనగర్ మీదుగా పెండ్‌పల్లి వెళ్లాలంటే జంకుతున్నాం. గుంతను తప్పిస్తే మరో గుంతలో పడే అవకాశం ఉంది. రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు మరమ్మతు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి.

– ఆనందం, వాహనదారుడు

తారురోడ్డు వేయాలి



హవర్గ నుంచి బిలోలి, సాత్‌గాం రోడ్డు కంకర తేలి ఉంది. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది. నిధులు మంజూరు చేసి తారు రోడ్డు వేయాలి.

– నారాయణ్, ప్రయాణికుడు

నిధులు మంజూరు కాగానే..

లక్ష్మీనగర్ నుంచి సాత్‌గాం రోడ్లపై గుంతలు పడ్డాయి. ఈవిషయమై ఉన్నతాధికారులకు ఇది వరకే ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే వెంటనే మరమ్మతు చేపడుతాం.

– గౌరిష్, పీఆర్ ఏఈ, లోకేశ్వరం

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



నిర్మల్‌చైన్‌గేట్: దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



ఖానాపూర్: ఎస్సై రాహుల్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్/సోన్/లక్ష్మణచాంద/ఖానాపూర్: ప్రధాని మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్మల్ బీజేపీ పట్టణ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, ఏనుగు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోన్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు మార గంగారెడ్డి, సాగర్, ముత్కపల్లి నరేష్, మామిడాల సంతోష్, పేసరి గణేష్, మేకల మల్లేష్, గడ్డం నరసయ్య, దాసరి శ్రీనివాస్, రాము, రాజేశ్వర్, సాయినాథ్, మల్లన్న, అమత్, మక్కన్న, వెంకటనరసయ్య, సత్యం, పత్తి రాజు, పోశెట్టి, గణేశ్, రంజిత్, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు. దేశ ప్రధాని మోదీకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు చిన్నయ్య పేర్కొన్నారు. లక్ష్మణచాందలో ఆయన మాట్లాడుతూ బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, జీవన్‌రెడ్డి, అడ్వాల రమేశ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖానాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాహుల్ గైక్వాడ్‌కు బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షుడు ఉపేందర్, పట్టణ అధ్యక్షుడు మనోజ్, నాయకులు నాయిని సంతోష్, మదిరె శ్రీనివాస్, చిలుకూరి గిరి, స్వామి, అనిల్ రావు, లింబాద్రి, రమేశ్ తదితరులు ఉన్నారు.

‘మన్ కీ బాత్’ వీక్షించిన బీజేపీ నేతలు



పెద్దూర్‌లో వీక్షిస్తున్న నాయకులు

కడెం: మండలంలోని పెద్దూర్‌లో ఆదివారం ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. మండల అధ్యక్షుడు కాశవేని శ్రీనివాస్, నాయకులు రాపర్తి శ్రీనివాస్, సకినాల ప్రవీణ్, ముల్కి, కృష్ణ, శ్రీరామ్, భీమన్న, నల్లగొండ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో బూత్‌ల వారీగా మన్ కీ బాత్‌లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్, నాయకులు చిలుకూరి గిరి, రమణరావు, స్వామి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

వెళ్లి రావయ్యా..బొజ్జ గణపయ్యా

లోకేశ్వరం/తానూరు/భైంసాటౌన్/కుభీర్/భైంసారూరల్/కుంటాల/లక్ష్మణచాంద/సోన్/నిర్మల్‌టౌన్/ముధోల్: జిల్లాలో వినాయక నిమజ్జన శోభాయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. వెళ్లి రావయ్యా..బొజ్జ గణపయ్యా అంటూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు మండపాల వద్ద వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందంగా అలంకరించిన వాహనాల్లో విగ్రహాలను ఉంచి బాజభజంత్రీలు, యువకుల నృత్యం చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఐదురోజుల పాటు పూజలందుకున్న గణపయ్యలను గోదావరి, చెరువుల్లో నిమజ్జనం చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



కుభీర్ మండలం పార్డి(కె)లో..



తానూరు మండలం వడ్‌గాంలో..



భైంసాటౌన్: నిమజ్జనానికి తరలుతున్న గౌరీ గణేశ్ మండలి విగ్రహం



లక్ష్మణచాంద మండలం పీచరలో చెరువు వద్ద..



ముధోల్ మండలం తరోడా గ్రామంలో..



సోన్ మండలం న్యూబొప్పారంలో..



నిర్మల్‌టౌన్: నిమజ్జన శోభాయాత్రలో భక్తులు



భైంసా మండలం పేండ్‌పెల్లిలో శోభాయాత్ర

గోదావరి మిగిల్చిన నష్టం



ధర్మారం వద్ద కొట్టుకుపోయిన సోయాబీన్



పీచర సమీపంలో మొక్కజొన్న

లక్ష్మణచాంద: ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎస్సారెస్పీ నుంచి దిగువకు ఒకేసారి 5.75 లక్షల క్యూసెక్కుల నీటిని వదలారు. మండలంలోని గోదావరి పరీవాహక పీచర, ధర్మారం, పార్‌పెల్లి, మునిపెల్లి, చింతల్‌చాంద గ్రామాల్లో వరి, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి తదితర పంటలు నీటిలో మునిగాయి. కొన్నిచోట్ల పంటలు పూర్తిగా కొట్టుకుపోయి ఆనవాళ్లు లేకుండా పోయాయి. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. కాగా, ఎస్సారెస్పీలోకి భారీగా ఇన్‌ఫ్లో రావడంతో 39 గేట్లు ఎత్తి దిగువనకు నీటిని వదిలారు. చింతల్‌చాంద సమీపంలో వరి పంటలు పూర్తిగా నీటిలో మునిగి చెరువులను తలపించాయి. ఆదివారం గేట్లు మూసివేయడంతో గోదావరి నది తగ్గడంతో ఆదివారం పంట పొలాలు పచ్చగా కనిపించాయి.



పంటల సర్వే చేస్తున్న ఏవో గిరిరాజ్

పంటలపై సర్వే

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్, పోట్‌పల్లి(ఎం), హథ్గాం, సాథ్గాం, బిలోలి, హవర్గ, మన్మద్ తదితర గ్రామాల్లో సుద్దవాగు ఉధృతికి నష్టపోయిన పంటలపై సర్వే చేసినట్లు ఏవో గిరిరాజ్ తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన 332 ఎకరాల్లో పంటల నష్టం జరిగిందని నివేదిక తయారు చేశారు. భారీ వర్షాలకు గడ్డెన్న వాగు ప్రాజెక్టు ఉధృతికి పత్తి 135, సోయాబీన్ 115, వరి 82 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



రైతులతో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

మామడ: వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. మండలంలోని కమల్‌కోట్, పొన్కల్, నల్దుర్తి గ్రామాల గోదావరి నది తీర చేలను ఆదివారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. నాయకులు లింగారెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్, అన్వర్, శేఖర్, లింగన్న, నర్సారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

కోతకు గురైన రోడ్డు పరిశీలన



పరిశీలిస్తున్న శ్రీహరిరావు

నర్సాపూర్(జి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని నందన్‌ఎక్స్‌రోడ్డు వద్ద బీటీ రోడ్డు కోతకు గురైంది. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఆదివారం దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. త్వరగా మరమ్మతు చేపట్టాలని అధికారులను కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీంరెడ్డి, నాయకులు మహేందర్, సాగర్‌రెడ్డి, ఉమామహేశ్వర్, గజ్జారాం, కాల్వ రఘు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి గ్రామానికి చెందిన నస్రీన్ బేగంకు రూ.23 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తన నివాసంలో ఆదివారం బాధిత మహిళకు చెక్కు అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ మ్యాదరి లక్ష్మి సుధాకర్, వకీల్, ఎస్‌కే.హైమద్ తదితరులు ఉన్నారు.

దెబ్బతిన్న పంటలు



చిన్న బెల్లాల్ సమీపంలో వరి పంటలో బురద ఇసుక మేటలు



చెరువులను తలపిస్తున్న పంటలు



ఆష్ట గ్రామంలో నీట మునిగిన పంటలు

కడెం: గోదావరి వరద ఉధృతికి చిన్నబెల్లాల్, లింగాపూర్, సారంగాపూర్ గ్రామాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆదివారం వరద ఉధృతి తగ్గడంతో పంటపొలాల్లో ఇసుక మేటలు బురదతో నిండిపోయాయి. ప్రభుత్వం స్పందించి తమ పంటల సర్వే నిర్వహించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ముధోల్: మండలంలోని ఆష్టా గ్రామంలో సుమారు 500ల ఎకరాల పంటలు నీటమునిగి చెరువులు తలపిస్తున్నాయి. పత్తి, వరి, సోయా పంటలు దెబ్బతిన్నాయి. దాంతో పాటు అప్రోచ్ రోడ్ ధ్వంసమైంది.

దస్తురాబాద్: మండలంలోని రాంపూర్, గోడిసీర్యాల గోదావరి తీరప్రాంతాలను తహసీల్దార్ విశ్వంబర్ ఆదివారం పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంట నష్టంపై సర్వే చేస్తామన్నారు.

మద్యం పట్టివేత

ముధోల్: మండల కేంద్రంలోని నయాబాదిలో బెల్ట్ షాపులో ఆదివారం రాత్రి అక్రమ మద్యం పట్టుకున్నట్లు ఎస్సై బిట్లా పెర్సిస్ తెలిపారు. బెల్ట్‌షాపులో తనిఖీ చేయగా అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తుండగా పట్టుకున్నామన్నారు. వీటి విలువ రూ.5 వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


చెరువు పరిశీలన




ఎడ్‌బిడ్‌లోని చెరువును పరిశీలిస్తున్న అధికారులు

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ చెరువును ఆదివారం అధికారులు పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఇరిగేషన్ ఏఈ దేవేందర్, ఆర్‌ఐ నారాయణ్‌రావుపటేల్, ఎంపీడీవో శివకుమార్ పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా చెరువు గండిపడే అవకాశం ఉందని గ్రామస్తులు తెలపగా పలు సూచనలు చేశారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఘనంగా అన్నబావు సాఠె జయంతి



సూర్యాపూర్‌లో జయంతి వేడుకల్లో గ్రామస్తులు



లింగా గ్రామంలో పాల్గొన్న నాయకులు

కుంటాల/భైంసారూరల్: కుంటాల మండలంలోని సూర్యాపూర్, భైంసా మండలం లింగా గ్రామంలో సాహిత్య రత్న అన్నబావు సాఠె జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ ప్రతినిధి గోసేకర్ శంకర్, మాజీ సర్పంచ్ బక్కి సునీత, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, డైరెక్టర్ సాయి కిరణ్, నాయకులు దుప్పే గణేశ్, అబ్దుల్ రజాక్, గజానంద్, సాయినాథ్, శివాజీ, దిగంబర్, దినాజీ, గంగారాం, చంద్రకాంత్, రాందాస్, శివాజీ, మహేష్, రాజన్న,ముతేష్,రాజేశ్వర్ పటేల్, విఠల్, కమలాకర్ పాల్గొన్నారు.